# టీడీపీ నేతలు దళితులకిచ్చిన
# స్థలాలను ఆక్రమిస్తున్నారు

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన ఆనం విజయ్‌కుమార్ రెడ్డి
- దళితులకు న్యాయం జరగక పోతే హైకోర్టుకు వెళుతాం

ఆమంచర్ల గ్రామంలో దళితులకు ఇచ్చిన పట్టా భూముల్లో వేణు గోపాల్ నాయుడు, వాకా వెంకటేశ్వర్లు దున్నివేసి వాటిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆనం విజయ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

వివరాలు 2లో



నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం | 25 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


## ప్రకృతి వనరులను
# టీడీపీ దోపిడీ చేస్తోంది

**మాజీ మంత్రి కాకాణి ఆరోపణ**




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రకృతి వనరులను దోపిడీ చేస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపిం చారు. సోమవారం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమిరెడ్డి అవినీతిని సాక్ష్యాధారాలతో సహా వివరించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.100 కోట్ల మేర ఇసుక దోపిడీకి సోమిరెడ్డి స్కెచ్ వేశారని ఆరోపించారు. ఇటీవల జిల్లా మైనింగ్ అధికారి విరువూరు వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న లారీ టిప్పర్‌లను పట్టుకున్నారని తెలిపారు. విరువూరు రీచ్‌కు అనుమతి లేకపోయినా.. ఇసుకను తవ్వుతున్నారని పేర్కొన్నారు. వాహనాలను పట్టుకున్న అధికారిని సోమిరెడ్డి బెదిరించారని, రీచ్‌లో ఇసుకను తీసుకెళ్లే దారులను తెగ్గొట్టారు. టీడీపీ నేతలు సూచించిన దారుల్లోనే వెళ్లాలని చెబుతున్నారని, అధికారులను బెదిరించి మరీ సోమిరెడ్డి సహజ వనరులను దోచుకుంటున్నారు. ఇరిగేషన్ కాలువలలో పూడికలు తీయకుండానే బిల్లులు చేసు కుంటున్నారని వివరించారు. దీనివల్ల నీరు చివరకు చేరక రైతులు ఇబ్బంది పడుతున్నారు. సర్వేపల్లిలో అనధికార బార్లను నిర్వహిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇసుక, మట్టి, ఇరిగేషన్ కాలువలు, గ్రావెల్, బూడిదలలో అక్రమాలతో పాటు, అనధికారికంగా బెల్ట్ దుకాణాలు బార్లను కొనసాగిస్తున్నాడు. సోమిరెడ్డి అవినీతి, అక్రమాలపై అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని.. కలెక్టర్, ఎస్పీలున్నా లేనట్లుగా ఉందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మారని వీధి బతుకులు



**చిత్తుకాగితాల సేకరణతోనే నిత్యజీవనం**

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :**

నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న కొందరు గిరిజనుల బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయి. నిత్యం వీరు రోడ్లపై ఉన్న చిత్తు కాగితాలు సేకరించి, వాటితోనే జీవనోపాధి పొందుతున్నారు. వీరిలో కొందరికి ఇప్పటికీ ఆధార్‌కార్డులు లేకపోవడం విశేషం. వీరి కోసం ఐటీడీఏ కార్యాలయం ఉన్నప్పటికీ అధికారులు వీరికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఇంతవరకూ సేకరించకపోవడం గమనార్హం. చాలా మంది నిరుపేద గిరిజనులు రోడ్లపై నిత్యం తిరుగుతూ అక్కడ పడి ఉన్న చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు తీసుకొని సంచుల్లో నింపుకొని వాటిని ఇనుప సామాన్లు అంగళ్లలో అమ్ము తుంటారు. ఆ వచ్చిన దానితోనే జీవనోపాధి పొందుతన్న కుటుంబాలెన్నో నగరంలో ఉన్నాయి. మీరు నిత్యం 300 నుంచి 500 రూపాయలు వరకు సంపాదిస్తూ కాలం గడుపుతున్నారు. ఆ నిరుపేద గిరిజనులు అధికారుల కళ్ళ ఎదుట తిరుగుతున్నా కూడా వారి గురించి పట్టించుకున్న వారు లేకపోవడం విశేషం. పేద గిరిజనుల కోసం



ప్రభుత్వం అనేక పథకాలు ఇస్తున్నప్పటికీ అర్హులైన కొందరు పేద గిరిజనులకు అందడం లేదు. నిత్యం ఆ పేద గిరిజనులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పలు వీధుల్లో సంచరిస్తూ.. అక్కడ పడి ఉన్న చిత్తు కాగితాలు, పడేసిన ప్లాస్టిక్ వస్తువులు సేకరిస్తున్నారు. ఆ వచ్చే నగదుతో వారి కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఎండనక, వాననక పలు వీధులు తిరుగుతూ కాలం వెళ్లబుచ్చుతున్నారు. వీరు పర్యావరణ పరిరక్షణ కోసం చేస్తున్న సేవా అపారం. రోడ్లపై పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తూ.. వారు

-మిగతా 2లో

## యూస్ అండ్ త్రో ప్లాస్టిక్‌కు
# స్వస్తి చెబుదాం

**= జిల్లా కలెక్టర్ ఆనంద్ =**



యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్‌కు స్వస్తి చెప్పి, రీ సైక్లింగ్ ప్రాసెస్ విధానంపై ప్రజలకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు.

వివరాలు 2లో

## వేమిరెడ్డి దంపతుల సౌజన్యంతో..
# ఇస్తిమా విజయవంతం



- వీపీఆర్ ఫౌండేషన్ సహకారం మరువలేనిది
- వేమిరెడ్డి దంపతులకు అల్లాహ్ ఆశీసులు ఉండాలి
- ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2 లక్షల వాటర్ బాటిళ్లు, వాటర్ ట్యాంకుల అందజేత
- ఇస్తిమా జయప్రదంపై ధన్యవాదాలు

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

కొడవలూరు మండలంలోని చంద్రశేఖరపురం వద్ద రెండు రోజులు నిర్వహించిన తబ్లిగ్ ఏ జమాత్ రాష్ట్రస్థాయి ఇస్తిమా విజయవంతం కావడంపై ఇస్తిమా నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఇస్తిమా విజయవంతంలో ప్రధాన పాత్ర వహించిన వేమిరెడ్డి దంపతులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఇస్తిమా ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల పాటు నిర్వహించిన తబ్లిగ్ ఏ జమాత్ రాష్ట్రస్థాయి ఇస్తిమా ముగింపు

-మిగతా 6లో

## ఎమ్మెల్యే సురేష్‌పై
# ఆరోపణలు హాస్యాస్పదం

**మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి**



ప్రజా సేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చి ఆనతి కాలంలోనే ఉదయగిరి నియోజకవర్గంలో ట్రస్ట్ స్థాపించి ఎన్నో వేల పేద కుటుంబాలకు సేవలు అందించిన మంచి వ్యక్తిత్వం ఉన్న ఎమ్మెల్యే సురేష్‌పై కొంతమంది తప్పుడు ప్రచారాలు చేయడం హాస్యస్పదంగా ఉందని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు.

వివరాలు 2లో

## వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులోగా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ ఆనంద్ తో పాటు జాయింట్ కలెక్టర్ కార్తీక్, జడ్పీ సిఇవో విద్యారమ, డ్వామా పీడీ గంగా భవాని, డిపిఒ శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్క రించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా అర్జీల పరిష్కారంలో అలసత్వానికి తావులేకుండా, సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపి రీ ఓపెన్ కాకుండా పరిష్క రించాలన్నారు. వచ్చిన అర్జీలలో రెవెన్యూ పరమైన అంశాలు అర్జీలు ఎక్కువగా ఉంటున్నా యని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు. పీజీఆర్ఎస్ అర్జీల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినందున అధికా రులు సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 150, మున్సిపల్ శాఖకు సంబంధించి 26, సర్వే 21, పంచాయతీ రాజ్‌శాఖ 25 కాగా, మిగిలినవి ఇతర విభాగాల కు సంబంధించిన అర్జీలు ఉన్నాయి.

### కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బకాయిలు చెల్లించాలి

జిల్లాలోని కోవూరు కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో 2013 సంవత్సరం నుంచి 2022 ఏప్రిల్ వరకు ప్రభుత్వం నిర్ణయించిన కటాఫ్ డేట్ వరకు కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్, చనిపోయిన కార్మికులకు ఇవ్వాల్సిన అలవెన్సును చెల్లించాలని కార్మికులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా మూతపడిన 6 షుగర్ ఫ్యాక్టరీల్లో బకాయిలు చెల్లించాలని కేవలం కోవూరు షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు మాత్రమే ఫ్యాక్టరీ కార్మికులకు మాత్రమే బకాయిలు ఇవ్వాల్సి ఉందని, తమకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని వారి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

### భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని పునః ప్రారంభించాలి

గత ఐదేళ్లుగా చట్టబద్ధమైన భవన కార్మిక సంక్షేమ నిధి క్లెయిములు పెండింగ్‌లో ఉన్నాయని, నీతో భవన నిర్మాణ కార్మికులు అనారోగ్యము, అంగవైకల్యము, మరణములకు సంబంధించిన సంక్షేమ నిధి డబ్బులు అందక చాలా ఇబ్బందులు పడుతున్నామని, నెల్లూరు జిల్లాలో ఐదు కోట్ల మేర క్లెయిములు చెల్లించాల్సి వుందని, వెంటనే కార్మికుల సంక్షేమ నిధిని పునరుద్ధరించి తమవు ఆదుకోవాలని కార్మికులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్‌టి వర్గీకరణ,ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. పి. పెంచలయ్య వినతి పత్రం అంద జేశారు. పరమేశ్వరీ నగట్లోదేవస్తానం కు చెందిన కాళీ భూమిలో దోమలు వ్యాపించకుండా మెరక చేయించాలన్నారు.ఇవే కాకుండా రెవిన్యూ, సర్వే, బిసి సంక్షేమం, ఇరిగేషన్, విద్య, వైద్యానికి సంబంధించిన అనేక అర్జీలు ప్రజలు అందజేశారు. కార్యక్రమంలో పలు శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

### టీడీపీ నేతలు దళితులకు ఇచ్చిన
## స్థలాలను ఆక్రమిస్తున్నారు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఆమంచర్ల గ్రామంలో దళితులకు ఇచ్చిన పట్టా భూముల్లో వేణుగోపాల్ నాయుడు, వాకా వెంకటేశ్వర్లు దున్నివేసి వాటిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి ఆనం విజయ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు నెల్లూరు నగరంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం ఆయన దళితుల తరపున వినతిపత్రం అందజేశారు. ఆమంచర్ల గ్రామంలో టీడీపీ నాయకులు అడ్డు అదుపు లేకుండా వ్యవహరిస్తున్నారని, గతంలో ఇచ్చిన పట్టాలకు సంబంధించి భూములను దున్నివేశారని ఆయన ఆరోపించారు. జిల్లా కలెక్టర్ నెల్లూరు ఆర్డీవో తక్షణం స్పందించి దళితులకు న్యాయం చేయాలని, లేకపోతే తాము హైకోర్టుకు వెళ్తామని ఆయన హెచ్చరించారు.

## మారని వీధి బతుకులు

(మొదటి పేజీ తరువాయి)



కాలం గడుపుతున్నారు. కనీసం కొందరికి ఉండేందుకు ఇల్లు, రేషన్, ఆధార్ కార్డులు కూడా లేకపోవడంతో వారికి ప్రభుత్వం ఇస్తున్న పథకాలు పొందలేకపోతున్నారు. ఇకనైనా అధికారులు నిరుపేద గిరిజనులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి వివరాలను సేకరించి అర్హులైన ప్రతి పేద గిరిజనులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేవిధంగా కృషి చేయా ల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## యూస్ అండ్ త్రో ప్లాస్టిక్‌కు స్వస్తి చెబుదాం





### జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్‌కు స్వస్తి చెప్పి, రీ సైక్లింగ్ ప్రాసెస్ విధానంపై ప్రజలకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో స్వచ్ఛాంధ్ర గురించి వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రతి మూడో శనివారం ఒకరోజు నిర్వహించే కార్యక్రమం కాదని, నిరంతరం జరిగే ప్రక్రియ అని అన్నారు. శాఖాపరంగా ప్రతిరోజూ అనేక మంది ప్రజల్ని కలుస్తుంటారని, అటువంటి సందర్భాల్లో స్వచ్ఛాంధ్ర గురించి అవగాహన కలిగించాలన్నారు. ప్రతినెలా ఓ ప్రత్యేకమైన థీమ్‌తో జరిగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై అందరినీ జాగృతం చేయాలన్నారు. యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్‌కు స్వస్తి చెప్పి, రీ సైక్లింగ్ ప్రాసెస్ విధానంపై ప్రజలను ప్రోత్సహించాలన్నారు. పునర్వినియోగపరచలేని వ్యర్థాలను వేరు చేసి, పునర్వినియోగానికి సిద్ధం చేసే ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దీని ద్వారా సంపద ఉత్పత్తి జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలోని పాఠశాలల్లో వ్యర్థాలను విభజించే ప్రక్రియపై అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు. ఇందుకోసం ఐటీసీ వారి సహకారంతో పాఠశాలల్లో డెమో ఇప్పిస్తే పిల్లల మనసుల్లో నిలిచిపోతుందన్నారు. ఈ ప్రక్రియ జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలో జరిగే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంజనీరింగ్ శాఖల్లో రీ సైక్లింగ్‌తో చేసిన సెంట్రింగ్ మెటీరియల్ వాడేవిధంగా కాంట్రాక్టర్లను ప్రోత్సహించాలన్నారు. అలాగే ప్లాస్టిక్ ఉత్పత్తుల వ్యర్థాలతో బీటీ రోడ్లను కనీసం 100 మీటర్లు వేసి, అక్కడ ప్రత్యేక డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా మిగిలిన అన్ని శాఖలు కూడా తమ తమ విధుల్లో భాగంగా గ్రామ సభలు నిర్వహించినప్పుడు లేదా పొలంబడి కార్యక్రమాలు చేపట్టినప్పుడు స్వచ్ఛ ఆంధ్ర గురించి ప్రత్యేకంగా చర్చించి ప్రజా బాహుళ్యంలోకి చొచ్చుకు పోయేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శాఖ వినూత్నంగా ఆలోచించి వ్యర్థాల పునర్వినియోగానికి సిద్ధం చేసే ప్రణాళికలు రచించి, సంబంధిత నివేదికను ఆర్‌డబ్ల్యూఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌కు అందజేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ డీపీవో శ్రీధర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సురేష్‌పై ఆరోపణలు హాస్యాస్పదం

- ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చిన సురేష్
- ఆయనపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేదే లేదు
- మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చి ఆనతికాలంలోనే ఉదయగిరి నియోజకవర్గంలో ట్రస్ట్ స్థాపించి ఎన్నో వేల పేద కుటుంబాలకు సేవలు అందించిన మంచి వ్యక్తిత్వం ఉన్న ఎమ్మెల్యే సురేష్‌పై కొంతమంది తప్పుడు ప్రచారాలు చేయడం హాస్యస్పదంగా ఉందని కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండలంలోని బ్రాహ్మణ క్రాక టిడిపి కార్యాలయంలో ఆయన మండల నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. ఇటీవల కొన్ని చానల్లో, మీడియాలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు అవినీతి మరకలు అంటించాలనే ఉద్దేశంతో వైఎస్ఆర్ సీపీకి చెందిన నాయకులు, కొన్ని మీడియా సంస్థలు అతనిపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సురేష్ రాజకీయాల్లోకి విలువలు నీతిని నమ్ముకుని ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్యేగా టికెట్ రాకముందే నియోజకవర్గంలో తన ట్రస్టు ద్వారా 8 మండలాల్లో ప్రజలకు సేవలు అందించారని గుర్తు చేశారు. అనంతరం నియోజకవర్గంలో చేస్తున్న సేవలను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లు ఉదయగిరి అభ్యర్థిగా ప్రకటించి ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఆయన గెలుపుకు జలదంకి మండలంలోని తనతోపాటు ఎంతో మంది నాయకులు కార్యకర్తలు కృషి చేశారని వివరించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజా సంక్షే మమే ధ్యేయంగా సురేష్ అడుగులు వేస్తున్నారన్నారు. అయితే ఇటీవల ఎక్కడో ఏదో జరిగిన చిన్న విషయాలకు ఎమ్మెల్యే సురేష్‌పై అసత్య ఆరోపణలు తప్పుడు కథనాలు ప్రచురించడం మంచి పద్ధతి కాదన్నారు. మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైసీపీ ఇంచార్జ్ రాజగోపాల్ రెడ్డిలు ఉదయగిరి నియోజకవర్గంలో పిల్లికి బిక్షు పెట్టిన దాఖలా లేవన్నారు. తన ఏదో ఇంజనీరింగ్ కాలేజీ, స్కూలు తెచ్చామని గొప్పలు చెప్పుకుంటారే కానీ, పేదలకు సేవ చేసిన దాఖలాలు లేవన్నా రు. ఎన్నారైగా ఉండి పేదలకు సేవ చేయాలనే ఒక్క సంకల్పంతోనే రాజకీయాల్లోకి వచ్చి ఉదయగిరి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న సురేష్ వ్యక్తిత్వాన్ని కించప రచడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పులుగుంట మధుమోహన్‌రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు మొనగాల తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు తలపులేని మధుసూదన్ రావు, టీడీపీ నాయకులు దగ్గుమాటి మాల్యాద్రి, పూనూరు రామకృష్ణారెడ్డి, కొొ్రపాటి రామారావు, లింగంగుంట దశరథ రామానాయుడు, మట్టేపు కొండలరావు, గంట అశోక్, మేదరమెట్ల శేషారెడ్డి, మేకల శ్రీనాథ్ రెడ్డి, సింగమనేని మనోజ్, మండలంలోని టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించిన ఈఓ

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో వెలసియున్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షి తాయి దేవస్థానంలో ఈనెల 26న శివరాత్రి పర్వదినం సందర్భంగా దేవస్థానం నందు శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు అమ్మవార్లకు నవావరణ పూజలు విశేష కార్యక్రమాలు, ప్రత్యేక పుష్పాలంకరణ, రాత్రి వెండి రథోత్సవం ప్రాకారోత్సవం, లింగోద్భవ కాల అభిషేకము వెండి నంది సేవ గ్రామోత్సవం జరుగుననని దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. భక్తులు సౌకర్యార్థం అన్నప్రసాద వితరణ, ఉచిత ప్రసాదం, త్రాగునీరు, మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు, పార్కింగ్, క్యూలైన్, క్లాత్ పందిరి ఏర్పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జొన్నవాడ వారిచే ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహణ, పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, వాలంటీర్లు ఏర్పాటు, మైక్ అనౌన్స్మెంట్, భక్తులు కాలక్షేపము కొరకు సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తి సినిమా ప్రదర్శన ఏర్పాట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి పర్యవేక్షించారు.

**భక్తులకు గమనిక :** ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఈనెల 26న రాత్రి 11.00 గంటలకు లింగోద్భవ కాల అభిషేకం అనంతరం ఆలయం మూసివేయబడును. భక్తులకు శ్రీవార్ల దర్శనం తేది 27వ తేదీ ఉదయం07.00లకు నుండి ప్రారంభం అగుననని తెలిపారు. 26వ తేదీ బుధవారం మహా శివరాత్రి పర్వదినాన విశేష కార్యక్రమాలు ఉదయం 06.30 నిమిషాలకు పులకాపు ఉభయకర్తలకు దర్శనం, ఉదయం 07.00 నుండి 01.00 వరకు శీఘ్ర దర్శనం /ప్రత్యేక దర్శనం/ఉచిత దర్శనం ఉదయం 07.00 నుండి 08.30 వరకు శ్రీమల్లికార్జున స్వామివారికి లఘున్యాస అభిషేకం, ఉదయం 07.30 నుండి 08.30 వరకు శ్రీకామాక్షితాయి అమ్మవారికి నవావరణ పూజ, ఉదయం 09.00 నుండి 10.30 వరకు శ్రీమల్లికార్జున స్వామివారికి మహన్యాస అభిషేకము, ఉదయం 10.30 నుండి 11.30 వరకు శ్రీవార్ల కళ్యాణోత్సవం, ప్రసాద వినియోగం, మధ్యాహ్నం 12.00 గంటలకు అన్నప్రసాద వినియోగం అలాగే సాయంత్రం 05.00 నుండి 09.00 వరకు మాత్రమే( శీఘ్రదర్శనం/ప్రత్యేక దర్శనం /ఉచిత దర్శనం) తదుపరి 27వ తేదీ ఉదయం 7.00 గంటలకు శ్రీవార్ల దర్శనం ప్రారంభం, రాత్రి 07.00 ల సాంస్కృతిక నృత్య ప్రదర్శన కార్యక్రమాలు జరుగునున్నాయి. అలాగే రాత్రి 10.00 ల నుండి ఎల్.ఇ.డి స్క్రీన్ పై పౌరాణిక భక్తి సినిమాలు ప్రదర్శనలు,రాత్రి 07.00 వరకు శ్రీవార్ల వెండి రథోత్సవం, ప్రసాద వినియోగం (ఉభయకర్తలు : రావి నాగబ్రహ్మేశ్వర రావు కుటుంబ సభ్యులు, నెల్లూరు)రాత్రి 11.00 లకు లింగోద్భవ కాల అభిషేకము, ప్రసాద వినియోగం (ఉభయకర్తలు : శ్రీశైలం వారి



కుటుంబ సభ్యులు, జొన్నవాడ), లింగోద్భవకాల అభిషేకమునకు భక్తులు పాల్గొనదలచినచో టిక్కెట్టు 1కి రూ. 2000/- లు చొప్పున 20 టిక్కెట్లు మాత్రమే అనుమతించబడును అని కార్యనిర్వహణాధికారి తెలిపారు. పరిమితి టిక్కెట్లు మాత్రమే. అనంతరం ప్రసాద వినియోగం. రాత్రి 01.00 లకు వెండి నంది సేవ గ్రామోత్సవం. (ఉభయకర్తలు : శ్రీశైలం వారి కుటుంబ సభ్యులు, జొన్నవాడ) వారు వ్యవహరిస్తారని సహాయ కమిషనర్ కార్యనిర్వణాధికారి పేర్కొన్నారు.

# సముద్ర పరిశోధనలో కొత్త దిశ

## వీఎస్‌యూ మేరైన్ బయోలాజీ విభాగానికి ఎన్ఐఓటి బృందం సందర్శన



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) మేరైన్ బయోలాజీ విభాగాన్ని జాతీయ మహాసముద్ర సాంకేతిక సంస్థ (ఎన్ఐఓటి), చెన్నై ప్రతినిధులు సోమవారం సందర్శించారు. ఈ సందర్శనలో ఎన్ఐఓటి ప్రతినిధులుగా డాక్టర్ వినీత్ కుమార్ (సైంటిస్ట్-ఎఫ్, కోఆర్డినేటర్, డీప్ ఓసియన్ మిషన్), డాక్టర్ సచితానందం (సైంటిస్ట్-ఈ, మెంబర్, డీప్ ఓసియన్ మిషన్), డాక్టర్ వీఎస్ దేవిరామ్ గర్లపాటి (సైంటిస్ట్-డి, మెంబర్, డీప్ ఓసెయన్ మిషన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఐఓటి బృందం మేరైన్ బయోలాజీ విభాగంలోని అధ్యాపకులు, పరిశోధకులతో సమావేశమై సముద్ర జీవ వైవిధ్యం, ఉప్పునీటి పరిశోధనలు, తాజా సాంకేతిక అభివృద్ధులు వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే, సముద్ర పరిశోధనలకు ఉపయోగపడే పరికరాలను పరిచయం చేసి, సముద్ర పరిసరాల పరిరక్షణ, జీవవైవిధ్యాన్ని కాపాడే విధానాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. అదనంగా, మేరైన్ బయోలాజీ విభాగంలోని ప్రయోగశాలలు, తరగతి గదులు, మ్యూజియంలను సందర్శించి, విద్యార్థులతో పరిశోధనలపై మాట్లాడారు. విద్యార్థులకు సముద్ర పరిశోధనల ప్రాముఖ్యత, పరిశోధనా అవకాశాలు గురించి అవగాహన కల్పించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు మాట్లాడుతూ.. సముద్ర జీవ పరిసరాల అధ్యయనం, పరిశోధనలకు జాతీయస్థాయి సంస్థలతో అనుసంధానం అవసరమని తెలిపారు. ఎన్ఐఓటి వంటి ప్రతిష్టాత్మక సంస్థల సహకారం విశ్వవిద్యాలయానికి మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, మేరైన్ బయోలాజీ విభాగ అధ్యాపకులు ఆచార్య సిహెచ్ విజయ, డాక్టర్ ఎం.హనుమారెడ్డి, డాక్టర్ సిహెచ్. వెంకట్రాయలు, డాక్టర్ సౌజన్య, డాక్టర్ రామయ్య, డాక్టర్ కలింద్ర బాష, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆడిట్ చేస్తున్నాం : జిల్లా ఆడిట్ అధికారుల బృందం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ముత్తుకూరు గ్రామపంచాయతీలో రికార్డులకు సంబంధించి ఆడిట్ చేస్తున్నామని జిల్లా ఆడిట్ అధికారుల బృందం తెలిపింది. సోమవారం ముత్తుకూరు గ్రామపంచాయతీ కార్యాలయానికి ఆడిట్ అధికారులు వచ్చారు. ఈ సందర్భంగా అధికారుల రికార్డులు తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. దాదాపు పది సంవత్సరాల పరిపాలన పరమైన రికార్డులను చూసి అవసరమైన వివరాలను నమోదు చేసుకున్నారు. పంచాయతీలో నిధులు పక్కదారి పట్టాయని రికార్డులు నిర్వహణ సక్రమంగా లేదని ప్రభుత్వానికి ఫిర్యాదు చేయగా దీని మేరకు విచారణ కొనసాగుతూ ఉంది. అప్పటి అధికారులు అవినీతిపై ఆడిట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఆడిట్ పూర్తవుతుందని అధికారులు తెలియజేశారు. గ్రామపంచాయతీ అధికారులు సహకారం కూడా అందిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు.



# గ్రీవెన్స్ అర్జీ దార్లకు భరోసా కల్పించిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా దగదర్తి మండలంలో ఉన్న ముఖ్యమైన గ్రామాలు చెన్నూరు, దుండిగం, దామవరం, తిరువీధిపాడు పంచాయతీల నుండి వారి వారి సమస్యలపై గ్రీవెన్స్ డే సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయానికి హాజరయ్యారు. వారి సమస్యల విషయం పై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొని, ప్రజల సమస్యలపై అధికారులతో మాట్లాడి వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని, అలాగే రైతులకు వస్తున్న చిన్నపాటి సమస్యలను పరిత గతిన పూర్తి చేసి దేశానికి వెన్నుముకైనా రైతులను అధికారులు సిబ్బంది సమస్యల పట్ల ప్రముఖుత చూపించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. అలాగే ప్రజల సమస్యలపై కూడా పరిష్కరించేందుకు తగిన కృషి చేయాలని అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూకబ్జాలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండలం చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికార పక్షాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలి

▸ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సూచన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** బడ్జెట్ సమావేశంలో అధికార పక్షంని సమర్థవంతంగా ఎదుర్కోవాలని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శాసనమండలి సభ్యులతో సోమవారం తాడేపల్లిలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీగా అధికార పార్టీ సభ్యులను ఎలా ఎదుర్కోవాలని కొన్ని సూచనలు చేశారు. ప్రజా సమస్యలను శాసనమండలిలో ఎలా లేవనెత్తాలి తదితర అంశాలపై సభ్యులతో జగన్మోహన్‌రెడ్డి చర్చించారు. ఈసమావేశానికి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై. వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన సూచనలు, సలహాలు పాటిస్తూ మండలిలో ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యల పరిష్కార దిశగా చంద్రశేఖర్ రెడ్డి ప్రశ్నలు సంధించనున్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన.. కలిగిరి సీఐ వెంకటనారాయణ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** శ్రీ గంగా పార్వతి సమేత జానకి రామలింగేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవలు సందర్భంగా నిర్వహిస్తున్న ఏర్పాట్లను కలిగిరి సీఐ వెంకటనారాయణ పరిశీలించారు. మండల కేంద్రమైన జలదంకిలోని శ్రీ జానకి రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చ్ 1వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం కమిటీ చేపట్టిన ఏర్పాట్లను జలదంకి ఎస్ఐ సయ్యద్ లతీఫ్ ఫున్నిసా, జలదంకి మండల టిడిపి కన్వీనర్, సోమశిల ప్రాజెక్టు వైస్ చైర్మన్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, దేవస్థాన ఉత్సవ కమిటీ చైర్మన్ కూరపాటి దయాకర్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహాశివరాత్రిని ఎంతో ఉత్సాహంతో ఘనంగా నిర్వహించుకోవాలని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# బీసీల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం : చైర్ పర్సన్ సుప్రజామురళి

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బలహీన వర్గాల స్వయం ఉపాధి కోసం సబ్సిడి రుణాలు అంద చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ సుప్రజామురళి కృతజ్ఞతలు తెలియజేశారు. నగర పంచాయతీ కార్యాలయంలో బుచ్చిరెడ్డి పాళెం పట్టణ పరిధిలో బీసీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను బ్యాంకర్లు ఇంటర్వ్యూ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుప్రజామురళి మాట్లాడుతూ.. బ్యాంకర్ల సహకారంతో బిసి కార్పొరేషన్ అందిస్తున్న సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి లోన్స్ రావాలని కోరుకుంటున్నానన్నారు. రుణాల కోసం అభ్యర్థులు సబ్మిట్ చేసే ప్రాజెక్ట్ రిపోర్టుతో బ్యాంకర్లు సంతృప్తి చెందక కొందరికి లోన్స్ రాకపోతే బాధ పడొద్దన్నారు. తెలుగుదేశం పాలనలో బిసిలకు బ్యాంకు రుణాలు అందచేయడం అనేది నిరంతరం జరిగే ప్రక్రియ అని ఈ సారి రాని వారు



మరోసారి ప్రయత్నం చేయాలని సూచించారు. విద్యార్హత సర్టిఫికెట్లు, ప్రారంభించబోయే వ్యాపారం తాలూకు సమగ్రమైన ప్రాజెక్ట్ రిపోర్టుతో పాటు రికవరి గ్యారెంటి లాంటి సంపూర్ణ సమాచారంతో ప్రయత్నిస్తే బ్యాంకులు తప్పకుండా రుణాలు యిస్తాయన్నారు. బిసిలకు అండగా నిలుస్తున్నఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుప్రజామురళి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ కమీషనర్ డి.బాలకృష్ణతోపాటు మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మర్రిపాడు శివాలయాల్లో నిర్వహించనున్న ప్రత్యేక పూజలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలంలోని మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అతి పురాతనమైన వేల సంవత్సరాల నాటి పలు శివాలయాలలో ప్రాతఃకాలం నుండి విశేషమైనటువంటి పూజా కార్యక్రమం నిర్వహించబడుతుందని పురోహిత బ్రహ్మ, చింతలపల్లి వసంత మధుసూదన్ శాస్త్రి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలు మండల పరిధిలోని చాబోలు గ్రామంలో అతి పురాతనమైన శివలింగం శ్రీ నీలగిరి నీలకంటేశ్వర స్వామిగా భక్తులచే పిలవబడుతూ.. కోరిన వారికి కొంగు బంగారుగా దట్టమైన అటవీ ప్రాంతమందు కొండల నడుమ వెలసిన స్వామి వారికి విశేష పూజా కార్యక్రమంలో లింగోద్భావ సమయ అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మరొక శివాలయం అతి పురాతనమైనటువంటి వేల సంవత్సరాల నాటి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి సమేత శ్రీ పరమేశ్వరుడు కొలువైయున్న దైవ క్షేత్రం ధర్మారావు చెరువు పల్లి గ్రామంలో వెలసి ఉంది. ఈ శివాలయం నందు స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడును. మరొక శివాలయం పొంగూరు కండ్రిక గ్రామం నందు శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి ఆశ్రమ ప్రాంగణంలో ఉమామహేశ్వర స్వామిగా పిలువబడుచున్న మహిమాన్వితమైన దైవ క్షేత్రం అందు విశేష అలంకరణ రుద్ర పారాయణ అభిషేక కార్యక్రమంలో నిర్వహించబడతాయి. మరొక సుప్రసిద్ధ క్షేత్రం కొన్ని వేల సంవత్సరములు నాటి శివలింగం నదీ తీర మందు అనాదిగా ఉన్నటువంటి ఈ శివలింగాన్ని పాత అల్లంపాడు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తాత రెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మ కీ. శే.చింతలపల్లి లక్ష్మీ నరసయ్య శర్మ కుమారుడు డా.చింతలపల్లి వసంత మధు సూదన్ శాస్త్రి అర్చకత్వంలో పునః ప్రతిష్టా కార్యక్రమం గావించి విశేషమైనటువంటి పూజా కార్యక్రమం అభిషేక ద్రవ్యాలతో ప్రత్యేక పూజలు అందుకుంటున్న శ్రీ అమరలింగేశ్వర స్వామి వారి లింగోద్భవం సమయంలో ప్రత్యేక అభిషేకము 108 లీటర్లు పాలు, 11కేజీ నెయ్యి, మొదలగు విశేష ద్రవ్యము లతో నిర్వహించబడును. వేద భూమి దైవ భూమిగా పిలవబడుచున్న పొంగూరు గ్రామంలోని శ్రీ సాంబ సదాశివ పార్థివలింగ అభిషేకము శివపార్వతుల కళ్యాణం రాత్రి 7 గంటల సమయంలో నిర్వహించి అతి పవిత్రమైన అమృత తుల్యమైన జన్మజన్మల పాపాలు ప్రక్షాళన గావించి పునీతులను చేయు మహా కుంభమేళ జలాలతో డ్రోన్ ద్వారా విచ్చేసిన ప్రజలందరిపై ప్రోక్షణ కార్యక్రమం చల్లా వెంకటేశ్వర్లు రెడ్డి అత్యంత వైభవంగా నిర్వహించబడును. అందుకు సంబంధించి ఆలయాలు శివరాత్రి పర్వదినానికి ముస్తాబవుతున్నాయి. పురోహితుల సలహాలతో ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు.

# వేదగిరి దేవస్థానం నందు సీల్డు టెండరు, బహిరంగవేలం

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండపై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు తేది 03-03-2025 సోమావారం దేవస్థానంకు పూర్తి హక్కు అనుభవం కలిగిన తలనీలాలు సేకరించుకొను హక్కు, చెప్పుల స్టాండ్, ప్రింటింగ్ పనులు చేయుట, కరెంట్ సామాన్లు ప్లంబింగ్ సామాన్లు సరఫరా చేయుట, మర్యాద వస్త్రములు సరఫరా చేయుట, కూరగాయలు సరఫరా చేయుట, భక్తులు సమర్పించిన ముతక బియ్యం విక్రయిన్చుకొను హక్కు, స్టేషనరీ వస్తువులు సరఫరా చేయుటకు దేవదాయ శాఖ అధికారంల సమక్షంలో లీజు హక్కులు తేది 01-04-2025 నుండి 31-03-2026 వరకు పొందుటకు రెండవసారి ఈ ప్రోక్యుర్మేంట్, సీల్డు టెండరు, బహిరంగవేలం దేవస్థానం నందు నిర్వహించబడుననని తలనీలాలు సేకరించుకొను హక్కుకు ఈ ప్రోక్యుర్మేంట్ ద్వారా తేది 21-02-2025 నుండి 02-03-2025 వరకు www.apeprocurement.gov.in వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకుని అప్లై



చేసుకొనవచ్చు అని టెండరు ఖరారు తేది 03-03-2025 ఉదయం 11.00 గంటలకు ప్రకటన చేయగలరని అదేవిధంగా సీల్డు టెండర్లు ప్రకటన తేది నుండి 02-03-2025 సాయంత్రం 5.00 గంటల వరకు దేవస్థానం కార్యాలయం నందు టెండరు ఫారంలు పొందవచ్చునని తేది 03-03-2025 ఉదయం 10.00 గంటల లోపల టెండరు ఫారంలు టెండరు బాక్స్‌లో వేయవలెనునని అదేరోజు మధ్యాహ్నం 12.00 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షంలో టెండరు దారుల పేర్లను ప్రకటించబడును అని, బహిరంగ వేలంలో పాల్గొను వారు ప్రథమ ధరావత్తు చెల్లించి ఉదయం 11.00 గంటలకు వేలంపాటలో పాల్గోనవల్సినదిగా తెలియపరస్తూ ఇతర షరతులు, వివరాలకు దేవస్థాన కార్యాలయం పనివేళల యందు, బహిరంగ వేలంపాట సమయం నందు కానీ తెలుసుకొనవలసినదిగా కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి తెలియజేశారు.

## ఘనంగా సరస్వతీ పూజ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం ఘనంగా సరస్వతీ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి సరస్వతి దేవి చిత్రపటం ఉంచి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో నిర్వహించారు. విద్యార్థులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆత్మకూరులోని బీఎస్సార్ హాస్పిటల్ అధినేత డాక్టర్ షకీలా వారి భర్త డాక్టర్ బొమ్మిరెడ్డి రవీంద్రారెడ్డి పేరు మీదుగా కూలింగ్ క్యాబినెట్‌ను బహుకరించారు. వేసవి వస్తుండడంతో విద్యార్థులకు చల్లటి నీరు అందించే విధంగా ఈ వాటర్ కూలర్ ను అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఆటపాటలతో విద్యార్థినులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సాదిక్ హుస్సేన్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయెతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న తొలి బడ్జెట్ సమావేశానికి సోమవారం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి హాజరయ్యారు. ముందుగా గవర్నర్ ప్రసంగం అనంతరం ప్రజల కోసం పోరాడే ప్రతిపక్షానికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఈ ప్రభుత్వం పాలన సాగించడం లేదన్న విషయాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ సభ్యులు గవర్నర్ దృష్టికి తీసుకు వెళ్లే ప్రయత్నం చేశారు. అలాగే పత్తి రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రశ్నించే ప్రజల గొంతు నొక్కేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారన్న విషయాలపై వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నినాదాలు చేసి సభను వాకౌట్ చేశారు.

## పారదర్శకంగా బీసీ కార్పొరేషన్ లోన్ల ప్రక్రియ

### - అదనపు కమిషనర్ నందన్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా ప్రజలకు ఆర్థిక చేయూతను అందించే దిశగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో లోన్ల మంజూరు ప్రక్రియను సోమవారం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు అదనపు కమిషనర్ నందన్ తెలిపారు. లోన్ మేళాలో లబ్దిదారులు తమకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలను సంబంధిత మెప్మా విభాగం సిబ్బందికి డివిజన్ల వారీగా అందజేశారు. ధ్రువీకరణ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం సంబంధిత బ్యాంకుల వారికి ఆయా పత్రాలను అందజేయనున్నట్లు అదనపు కమిషనర్ వెల్లడించారు. ఈ లోన్ మేళాలో బీసీ 3079, కాపు366, ఈబీపీ 361 మొత్తం 3806 సబ్సిడీ లోన్ల దరఖాస్తులు అందాయని వివరించారు. లోన్ల కొరకు బ్యాంకుల ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా జరగనుందని, త్వరలో ఇంటర్వ్యూ తేదీలను తెలియజేస్తామని కమిషనర్ తెలిపారు.

# బీవీ నగర్ మండల బీజేపీ నూతన కమిటీ



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్, బీవినగర్ మండల బీజేపీ పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ బీవినగర్ మండల పదాధికారుల కమిటీ నీ (20, 21, 22, 23, 24 డివిజన్లు) మండలాధ్యక్షుడు గుంజి శ్రీనివాసులు, జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి యరబోలు రాజేష్ ప్రకటించారు. ప్రధాన కార్యదర్శులు 2, ఉపాధ్యక్షులు 6, కార్యదర్శిలు 6, ట్రెజరర్ 1 మండలంలో బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా డివిజన్‌లలో ప్రజలకు అందుబాటులో ఉంటూ కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలను ప్రజలకి వివరించి ఆ పథకాలు ప్రజలకి చేరే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తద్వారా పార్టీ బలపడేందుకు అవకాశం ఉంటుందని, అలాగే మండలంలో అన్ని మోర్చా కమిటీలు అన్ని వర్గాల ప్రజలతో యువతతో మహిళలతో కమిటీలు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు బసిరెడ్డి విజయకుమార్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోసూరు బాలయ్య గౌడ్, సీనియర్ బీజేపీ నాయకులు గెట్టిబోయిన పెద్ద రోశయ్య, దేవిరెడ్డి హరిచంద్ర రెడ్డి, సర్వేపల్లి రఘురాం బాబు, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి నక్కా సత్యనారాయణ, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు శానంపూడి సుధాకర్, ఇగుటూరి ఆదిశేషయ్య, కంటే శ్రీకాంత్ బాబు, కట్టా సాయి, సాయి సిద్దేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల సంసిద్ధత మేళాను ప్రారంభం : ఎంపీడీఓ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజుల నుండి అంగన్వాడీ టీచర్లకు శిక్షణ సమావేశం నిర్వహిస్తున్నారు. ఐదో రోజు ఈ శిక్షణా సమావేశానికి ఎంపీడీవో శ్రీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని సంసిద్ధత మేళను ప్రారంభించారు. అనంతరం అంగన్వాడి టీచర్లు తయారు చేసిన వివిధ రకాల టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సందర్శించి పరిశీలించారు. అనంతరం వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ.. అంగన్వాడీ టీచర్లు పిల్లల యొక్క, తల్లుల యొక్క పోషణ రక్షణ బాధ్యతల్ని మాత్రమే కాకుండా పిల్లల సంపూర్ణ అభివృద్ధిలో భాగమై శారీరక అభివృద్ధి, మేధావివృద్ధి, సూచనాత్మక, భాషాభివృద్ధిలపై దృష్టి సారించి వారి యొక్క సర్వతో ముఖాభివృద్ధికి దోహదపడాలని సమాజంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గోవిందయ్య, వెంకట సుబ్బయ్య జిల్లా రిసోర్స్ పర్సన్‌లు కే.మధుసూదన్ రావు, బి.మధుసూదన్ రావు, సుహాసిని, కావలి మండల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

### హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చేతుల మీదుగా

# బహుమతులు, విద్యా సామాగ్రి పంపిణీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి గుర్రం సీతాపతి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల తోపాటు పరీక్షలకు అవసరమైన విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమం కృష్ణపట్నం గ్రామంలోని కరణాల వీధి కేంద్రంగా సోమవారం జరిగింది. ఈ కార్యక్రమం శిష్టకరణం ఐక్యవేదిక ఆధ్వర్యం లో నిర్వహించారు. ఐక్యవేదిక ఆహ్వానం మేరకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి గుర్రం సీతాపతి హాజరయ్యారు. ఐక్యవేదిక నాయకులు ఆయనకు

**కరణం శిష్టకరణం ఐక్యవేదికకు ప్రశంసలు**

ఘన స్వాగతం పలికారు. గడచిన విద్యాసంస్థల్లో పదవ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన ఆయా సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చే కార్యక్రమం జరిగింది. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థిని విద్యార్థులు, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు రాస్తున్న వారికి ఐక్యవేదిక తరపున అవసరమైన విద్యాసామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరణం శిష్టకరణం ఐక్యవేదిక జిల్లా నాయకులు కరణం ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## మాలేపాటిని కలిసిన మండల ప్రజలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో సీనియర్ నాయకులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడుని ఆ మండల ప్రజలు వివిధ సమస్యలపై ప్రేమపూర్వకంగా కలిశారు అనంతరం మాలేపాటి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై అధికారులతో మాట్లాడి ప్రజలు, రైతు సమస్యలను పరిష్కరించేందుకు తను వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ప్రజలకు భరోసా కల్పించారు. అనంతరం ప్రజలతో కొద్దిసేపు మండలంలోని వివిధ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండలం ఉన్న రైతులు ప్రజలు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల ఆందోళన




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గత ఐదు సంవత్సరాలుగా స్థంబింపబడిన 'భవన కార్మిక సంక్షేమ నిధి'ని తిరిగి ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ – కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాయకులు కలెక్టరేట్ వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా కార్యదర్శి షేక్ ముక్తీయార్ మాట్లాడుతూ.. ప్రసూతి, అంగ వైకల్యం మరణాలకు సంబంధించి నలభై వేలకు పైగా కార్మికుల క్లెయిమ్స్ చెల్లింపు పెండింగ్‌లో ఉన్నదని, నెల్లూరులో ఐదు కోట్లకు పైగా చెల్లింపులు చెల్లించలేదని, దారి మళ్లించి 1400 కోట్ల రూపాయలు తిరిగి జమ చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ నిధిని తిరిగి ప్రారంభించి పెండింగ్ క్లెయిమ్స్ త్వరగతిన చెల్లించాలని కోరారు. సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి పై సౌకర్యాలతోపాటు పని భద్రత, ఆరోగ్యం, ఋణ సహాయం మొదలగు పదకొండు సహాయ కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం ఉదయం ధర్నా నిర్వహించి వినతిపత్రం కలెక్టరు కార్యాలయంలో ఇచ్చారు.

## ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమానికి అధికారుల డుమ్మా



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ సుభద్ర అధ్వర్యంలో జరిగిన ప్రజావిజ్ఞప్తుల స్వీకరణ కార్యక్రమానికి పలు శాఖల అధికారులు డుమ్మా కొట్టారు. ఈకార్యక్రమానికి సుమారు 18శాఖల అధికారులు హాజరుకావల్సివుండగా ఏనాడు వచ్చిన దాఖలాలులేవు. కేవలం ఐదుశాఖల అధికారులు హాజరైనారు.కానీ వారిలో కొంతమంది అధికారులు తమ క్రింది స్థాయి అధికారులను పంపారు. దీంతో ప్రజలు అందిచే ఆర్జీల సంఖ్య కూడా క్రమేణా తగ్గిపోయింది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మారుమూల నుండ లాల్లో సోమవారం జరిగే ప్రజా విజ్ఞప్తుల స్వీకరణకు అన్నీ శాఖల అధికారులు హాజరయ్యోలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీశైలానికి బయలుదేరిన శైవభక్తులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కృష్ణంపల్లె గ్రామానికి చెందిన పలుపురు శైవభక్తులు సోమవారం శ్రీశైలానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారుమండలం రోజులపాటు కఠోర నియమి నిష్టలతో మాల ధరించి స్థానిక శివాలయంలో విశేషపూజలు, అభిషేకాలు, హెూమాలు నిర్వహించుకుని ఇరుముడి ధరించి శివనామస్మరణ చేస్తూ ప్రత్యేక వాహనంలో బయలుదేరి వెళ్లారు. వారికి కుటుంసభ్యులు, స్నేహితులు సాగనింపారు. ఆలయ ప్రాంగణం శివనామంతో మారు మ్రోగిపోయింది.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో మార్చి 1వ తేది నుండి 16వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వాహణకు సంబంధించి అన్నీ ఏర్పాట్లు చేసినట్లు పరిక్షా కేంద్ర ఛీఫ్ సూపర్నెంట్ ఎం.వాసు, డిపార్ట్ మెంట్ అధికారిణి పి.జమున తెలిపారు. వారు సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ.. ఈపరీక్షా కేంద్రంలో సుమారు 700మంది విద్యార్థులు పరిక్షలు వ్రాయ నున్నారన్నారు. 14 గదులు ఏర్పాటుచేసి 15 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ప్రతి గదికి సీసీ కెమేరాలు ఏర్పాటుచేశామన్నారు. ఈపరిక్షలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12గంటవరకు జరుగుతాయన్నారు. విద్యార్థులు అరగంట ముందుగా కేంద్రానికి చేరుకోవాలన్నారు. 9గంటలకు ఒక్కనిమిషం ఆలస్యమైన పరిక్షా కేంద్రంలోకి అనుమతిలేదన్నారు. పరీక్షలు ప్రశాంతగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

**పోలీస్ స్టేషన్ చేరిన ప్రశ్నాపత్రాలు :** ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు సంబందించిన ప్రశ్నా పత్రాల బండిల్స్ సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ కుచే రాయి. వాటిని పరీక్షల నిర్వాహణ అధికారులు పరిక్షించి ప్రత్యేక బాక్సలో వుంచి సీల్వేసి స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచారు.

# కనపర్తి రోడ్డును పరిశీలించిన జనసేన నాయకులు

**పొదలకూరు, మేజర్‌న్యూస్‌ :** మండలంలోనే కనపర్తికి వెళ్లే రోడ్డుని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేపల్లి నియోజకవర్గం ప్రజలు రెండుసార్లు ఓట్లేసి గెలిపించిన మాజీ ఎమ్మెల్యే మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సొంత మండలం అని చెప్పుకునే పొదలకూరు మండలం ఈ మండలంలో ప్రజలు రెండు సార్లు మెజార్టీ ఓట్లేసి గెలిపిస్తే ఇదే మండలంలో కనీసం రోడ్లు అస్తవ్యస్తంగా ఉంటే పట్టించుకున్న పాపాన పోలా ఇదే పొదలకూరు మండలంలో కోట్ల రూపాయలు విలువ చేసే తిప్పలను మింగేశాడు మైనింగ్‌ని మింగేసాడు కోట్ల రూపాయలు దోచుకున్నాడు. నేడు కూటమిలో భాగంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి 5 కిలోమీటర్లు రోడ్డుని నిర్మాణం చేసేలా మా వంతు కృషి చేస్తామని చెప్పి గ్రామస్తులకి మాట ఇవ్వడం జరిగింది. కుటమీ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుంది ఇది మంచి ప్రభుత్వం ఇది ప్రజా ప్రభుత్వం ప్రజలకు మా పై పెట్టుకున నమ్మకాన్ని నిలబెడతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం మహిళ



అధ్యక్షురాలు గుమ్మి నేని వాణి భవాని నాయుడు సందూరి శ్రీహరి, నారదాసు రవి, మనోజ్, ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు జమీర్, పులపుతూరు రామ్ గోపాల్, మహేంద్ర, శివకృష్ణ, మురళి, మనోజ్, మదన్, వాసు, చైతన్య, గోపాల్, మధు, మహేష్, మాల్యాద్రి, శ్రీధర్, అశోక్, రవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారుడు నుంచి మట్టెంపాడు గ్రామాన్ని కాపాడండి : సీపీఎం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్‌ :** నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని మట్టెంపాడు నందు భూ కబ్జా చేస్తున్న రాచమల్లు రమేష్ చెర నుండి మట్టెంపాడు గ్రామాన్ని కాపాడాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్‌లు మాట్లాడుతూ.. గతంలో నెల్లూరు రూరల్ తహసిల్దార్‌గా పనిచేసిన ధర్మయ్య, మట్టెంపాడు భూములను పరిశీలించి రద్దు చేసిన పట్టాలను తాను 32 ఎకరాలను కొన్నానని చెప్పుకుంటూ ఫేక్ డాక్యుమెంట్‌లను సృష్టించుకుని వస్తున్నాడని, గతంలో మెట్ట శేఖర్‌రెడ్డికి ఈ భూములకే ఇచ్చిన పాస్ పుస్తకాలను చెల్లవని, అప్పటినెల్లూరు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన శ్రీకాంత్ పాస్ పుస్తకాలను అభియెన్స్‌లో పెట్టినప్పటికీ లెక్కచేయకుండా మట్టెంపాడులో రాచమల్లు. రమేష్ భూ కబ్జాకు పాల్పడుతున్నాడని, గ్రామానికి పోయే 20 అడుగుల వెడల్పు గల బాటను ఆక్రమించి 20 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ వేస్తున్నాడని, దీనిపై సిపిఎం నెల్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ తహసిల్దార్‌కి రిపోర్టు చేసినా తహసిల్దార్ మెతక వైఖరి వల్ల పనులు ఆపడం లేదని కాబట్టి అధికారులు ఇప్పటికైనా స్పందించి రాచమల్లు రమేష్‌ను అక్కడ నుంచి ఖాళీ చేయించి అక్కడ సాగు చేసుకుంటున్నా పేద వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గుడి రవీంద్ర ఎన్.వి రమణయ్య పలిగల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో రెండవ స్థానం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్‌ :** రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో ముత్తుకూరు జడ్పీ హైస్కూల్ లో చెందిన విద్యార్థినిలు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి రెండవ స్థానాన్ని సాధించారు. ఈ విషయాన్ని స్కూల్ ఉపాధ్యాయులు సోమవారం మీడియాకు తెలిపారు. 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో ఈ పోటీలు జరిగాయి. విద్యార్థినిలు రక్షిత, గీత, మనోజిని, కావ్య శ్రీ సాధించారు. రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానాన్ని ఈ పోటీల్లో పొందారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విజయం సాధించిన వారిని అభినందించారు.



# వేమిరెడ్డి దంపతుల సౌజన్యంతో ఇస్తిమా విజయవంతం

*(మొదటి పేజీ తరువాయి)*

సందర్భంగా ఆ సంస్థ జిల్లా కార్యదర్శి నిజాముద్దీన్ వీపీఆర్ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల సహాయ సహకారాలతో రాష్ట్రం నలుమూలల నుంచి లక్షకు పైగా భక్తులు హాజరైనా.. ఎక్కడా ఇబ్బందులు లేవన్నారు. విద్యుత్, పోలీసు అధికారులతో మాట్లాడి ఇస్తిమా నిర్వహణకు అనుమతులు ఇప్పించడమే కాకుండా, ఇస్తిమా నిర్వహించే గ్రౌండ్ క్లియరెన్స్ కోసం జేసీబీ మొదలు.. స్నానపానాదుల కోసం 20కి పైగా వాటర్ ట్యాంకర్లతో నిరంతర నీటి సరఫరా, 2 లక్షలకు పైగా వాటర్ బాటిళ్లు అందజేశారన్నారు. అలాగే ఎప్పుకప్పుడు అధికారులతో సమన్వయం చేస్తూ.. ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. స్థానిక గ్రామాల ప్రజలు కూడా తమకు ఎంతో సహాయ సహకారాలు అంచారని గుర్తు చేశారు. వీపీఆర్ దంపతులకు అల్లాహ్ దీవెనలు ఎప్పుడూ ఉంటాయని ఆయన ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర టీడీపీ మైనారిటీ సెల్ కార్యదర్శి ముహమ్మద్ జాకీర్ షరీఫ్ మాట్లాడుతూ.. ఇస్తిమా నిర్వహణ విషయంలో సౌకర్యాల కల్పనకు సంబంధించి తాము ఏమడిగినా వేమిరెడ్డి దంపతులు సమకూర్చారని గుర్తు చేశారు. దాదాపు 25 ఎకరాల విస్తీర్ణం గల ఇస్తిమా గ్రౌండ్‌లో సిసి కెమెరాలు, లక్షల వాటర్ బాటిళ్లు, భక్తుల కోసం మొబైల్ టాయిలెట్స్ సమకూర్చి ఇస్తిమా విజయవంతం కావడానికి కృషి చేసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిలకు ఆయన ముస్లిం సమాజం తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఇస్తిమా విజయవంతంలో వేమిరెడ్డి దంపతుల పాత్ర వెలకట్టలేనిదని చెప్పారు. అలాగే మంత్రి నారాయణ, వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ సహకారంతో ఇస్తిమాను విజయవంతం చేయగలిగామని చెప్పారు. నిరంతరం పర్యవేక్షిస్తూ ముస్లింలకు ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. ఈ సందర్భంగా వారికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం నెల్లూరు పట్టణ టీడీపీ నాయకులు నాయకులు ఎస్ఆర్ ఇంతియాజ్ మాట్లాడుతూ.. ఈ ధార్మిక కార్యక్రమంలో వేమిరెడ్డి దంపతులను భాగస్వాములు చేసి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా సేవలు అందేలా సహకరించిన ఘనత రాష్ట్ర వక్ఫ్‌బోర్డు అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌దన్నారు. పారిశుద్ధ్య నిర్వహణకు నెల్లూరు నగరపాలక సిబ్బందిని కేటాయించిన మంత్రి పొంగూరు నారాయణకు, ఇస్తిమాకు అన్నీ తామై నడిపిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలకు ఇంతియాజ్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ.. స్థానిక టీడీపీ నేతల సహకారం, వేమిరెడ్డి దంపతుల దాతృత్వాన్ని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సయ్యద్ నౌషాద్, కొడవలూరు మండల టీడీపీ నాయకులు సతీష్, నాగేశ్వరరావు, పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సరస్వతీదేవి పూజ



**పొదలకూరు, మేజర్‌న్యూస్‌ :** పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం సరస్వతి దేవి పూజ నిర్వహించి, అనంతరం విద్యార్థులకు మార్చి 2025 పరీక్ష హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు అందరూ సత్ప్రవర్తనతో మంచిగా చదివి, మార్చి 1వ తేది నుంచి జరిగే పబ్లిక్ పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలన్నారు. అత్యధిక మార్కులతోపాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాల్సిందిగా ఆకాంక్షించారు. అనంతరం విజ్ఞాన్ జూనియర్ కళాశాల యాజమాన్యం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల కోసం వితరణగా అందించిన పరీక్షా సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే చర్యలు




**ఉదయగిరి, మేజర్‌న్యూస్‌ :** ప్రభుత్వ, ప్రైవేట్ స్కాన్ సెంటర్లలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఖాదర్ వల్లి పేర్కొన్నారు. ఆయన సోమవారం ప్రాంతంలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కాన్ సెంటర్లను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కాన్ సెంటర్లలో స్కాన్ చూసి ఆడ, మగ బిడ్డ వివరాలు తెలుప కూడదన్నారు.తెలిపితే చట్టరిత్యానేరమన్నారు. అనతరం సీహెచ్సీలోని గండిపాళెం పీహెచ్సీకి సంబంధించిన వ్యాక్సినేషన్ నిల్వ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలందించారు. అనంతరం మాట్లాడుతూ.. సిబ్బంది బాధ్యతగా పనిచేస్తూ కేటాయించిన లక్ష్యాలు నూరుశాతం సాధించాలన్నారు. రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలన్నారు. ఈయన వెంట వైద్యాధికారిణి శివకల్పన, తదితరులున్నారు.

## సౌత్ మోపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష సమావేశం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్‌ :** సౌత్ మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి, డాక్టర్ అర్షద్ ఆధ్వర్యంలోనెల వారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ సీడీ, ఎన్‌సిడి (కమ్యూనికేబుల్ డిజీసెస్, నాన్ కమ్యూనికేబుల్ డిజీసెస్) సర్వే, వ్యాధి నిరోధక టీ కాలకు సంబంధించిన హెడ్ కౌంట్ సర్వే, క్షయ వ్యాధి వారోత్సవాల సందర్భంగా క్షయ వ్యాధి రహిత సమాజం కోసం గ్రామాల్లో జరుగుతున్న అవగాహన శిబిరాలపై సమీక్ష చేసి ఆరోగ్య కార్యకర్తలు(స్త్రీ), (పు) మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లుకి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం పూర్తి చేయవలెనని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ పెంచలయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ బి.అశోక్, హెల్త్ సూపర్వైజర్లు రామారావు, రసూల్ పాల్గొన్నారు.

# 1బీ, అడంగల్ వచ్చేలా చూడాలని తహసిల్దార్‌కు వినతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పలువురు రైతులకు రీసర్వేలో జరిగిన తప్పిదాల వల్ల 1బీ, అడంగల్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు సత్వరమే చర్యలు చేపట్టి ఆన్‌లైన్‌లో వచ్చేలా చూడాలని సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ యం. సుభద్ర కు రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య బండగానిపల్లి పంచాయతీ కృష్ణారెడ్డిపల్లి గ్రామ రైతులతో కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించిన వందల సంఖ్యలో రైతులు భూ సమస్యలపై అర్జీలు సమర్పిస్తూనే ఉన్నారన్నారు. 1బీ, ఆడంగల్ రా కపోవడంతో రైతులు వ్యవసాయ శాఖకు సంబంధించిన సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారన్నారు. భూ సమస్యల పరిష్కారానికి కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారన్నారు. రైతుల సమస్యలను



దృష్టిలో ఉంచుకుని అధికారులు ఆన్లైన్లో వారికి సంబంధించిన భూ వివరాలు వచ్చేలా చూడాలన్నారు. లేని పక్షంలో కార్యాలయం ఎదుట ఆందోళన చెప్పడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయబ్, ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇంటి నివేశనస్థలాలు మంజూరు చేయాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో గూడులేని పేదలకు ఇంటినివేశనస్థలాలు మంజూరుచేయాలని పట్టణ సిపిఐ కన్వీనర్ జంగం నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు తహశిల్దారు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగం నాగరాజు మాట్లాడుతూ.. ఎన్నికలకుముందు కూటమినేతలు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల్లో అర్హులందరికీ ఇంటినివేశనస్థలాలు గ్రామాల్లో 3సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు ఇచ్చేలా హామీ ఇచ్చారన్నారు. ఇల్లు నిర్మించుకునేందుకు నాలుగులక్షల రూపాయలు మంజూరు చేస్తామని కూడా ప్రకటించారని, కానీ ఇప్పటివరకు ఇంటిస్థలాలు కేటాయించిన దాఖలాలు లేవని ఆయన పేర్కొన్నారు. పేదలు ఇంటిస్థలాల కోసం కార్యాలయాల చుట్టూరా తిరుగుతుండగా ఇంకా ఆన్‌లైన్ సైట్ ఓపెన్ కాలేదని అధికారులు చెబుతుఅన్నరన్నారు. అధికారంలో ఉన్న కూటమినేతలు ఇచ్చిన మాటనిలబెట్టుకోవాలని ఆయన కోరారు. కూటమినేతలు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలభర్తీ జరగలేదని, విద్యార్థులకు తల్లికివందనం అందజేయలేదని ఆయన పేర్కొంటూ విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందిపడుతున్నారని నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకులు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, అర్హులైన పేదలకు ఇంటిస్థలాలు, విద్యార్థులకు, మహిళలకు నగదు అందజేయాలని నాగరాజు డిమాండ్ చేశారు. వెంటనే ఇవ్వకుంటే ప్రజలపక్షాన పెద్దఎత్తున పోరాటాలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు, సిపిఐ అనుబంధ కార్మికసంఘ నాయకులు టి.మాధవరావు, టి.నరశింహులు, ఏ.శ్రీనివాసులు, ఎం.చెంచయ్య, డి.హజరత్తయ్య, కె.నాగేంద్ర, డి.వాసు, ఎస్‌డి రఫీ, పలువురు పేదలు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య లక్ష్యం.. ఉపాధి ఆశయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన సాంకేఉతికవిద్య అందించడం ప్రధాన లక్ష్యంగా, వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నది ఆశయంగా తమ కాలేజి కొనసాగిస్తున్నామని ఆత్మకూరు ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ శివకుమార్ పేర్కొన్నారు. సోమవారం కాలేజిలో ప్రాంగణ ఎంపికల కార్యక్రమం నిర్వహించారు. వశిష్టసాఫ్ట్ సర్వీసెస్‌ప్రవేట్‌లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. కాలేజిలో నాలుగవసంవత్సర ఇంజనీరింగ్ విద్యార్థులకు వివిధ విభాగాల్లో పరిక్షలు నిర్వహించిన కంపెనీ ప్రతినిధులు ఆరుమంది విద్యార్థులను ఉద్యోగాలకు ఎంపికచేసి నియామకపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ శివకుమార్ మాట్లాడుతూ.. తమ కాలేజిలో క్రమశిక్షణతో అధ్యాపకుల అంకితభావంతో విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తున్నామని, దాంతోపాటు వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలన్న ఆశయంగా తరచూ ప్రాంగణ ఎంపికల కార్యక్రమం నిర్వహిస్తుంటామన్నారు. ఈదపా తమ కాలేజికి చెందిన ఆరుమంది



విద్యార్థులకు ఉద్యోగాలకు ఎంపికకావడం సంతోషదాయకమంటూ ఎంపికైన వెంకటసుభాష్, ఆసిఫ్, లోకేష్, హరీష్, లక్ష్మిప్రసన్న, మనోజ్ కుమార్‌లను ప్రిన్సిపాల్ శివకుమార్, వైస్‌ప్రిన్సిపాల్ దేవానంద్, వివిద విభాగాల అధిపతులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్‌ఆర్ ప్రసాద్, టిపివో జోస్ఫిన్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** గండిపాలెం బాలుర రెసిడెన్షియల్ పాఠశాల యందు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సీజనల్ వ్యాధులైన చిన్నఅమ్మవారు, ఆటలమ్మ, టైఫాయిడ్, జాండీస్, అసంక్రమణ వ్యాధులైన క్యాన్సరు డయాబెటిక్ హైపర్ టెన్షన్ స్ట్రోక్ తదితర వ్యాధులకు తీసుకోవలసిన జాగ్రత్త గురించిసోమవారం హెల్త్ ఏడ్యూకెటర్ వెంకటసుబ్బయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ చేతులను తరచూ శుభ్రం చేసుకుంటూ వేడి ఆహార పదార్థాలను శుభ్రమైన త్రాగునీరును తీసుకోవాలని తెలియజేశారు వేసవికాలం ప్రారంభం అవుతున్నందున స్మాల్ ఫాక్స్ వ్యాధి లక్షణాలు గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యాలయాల్లో పొగాకు ఉత్పత్తులు సేవించరాదని ఆ విధంగా సేవించిన సో క్యాన్సరు దీర్ఘకాలిక వ్యాధులు ప్రభలుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయరాజ్ ఆరోగ్య పర్యవేక్షకుడు చెన్నయ్య ఎంఎల్ హెచ్ పి మెర్సీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వర్డ్‌ఛాంపియన్ పోటీలకు వెన్నవాడ విద్యార్థిని



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విభా జిల్లాస్థాయి పోటీలకు ఆత్మకూరు మండలం వెన్నవాడ మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల 2వతరగతి విద్యార్థిని కె.నైనిక జిల్లాస్థాయికి ఎంపికైందని ఆపాఠశాల ప్రధానోపాధ్యాయుడు కలిశెట్టి రవీంద్రకుమార్ పేర్కొన్నారు. విభా, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఇంగ్లీష్‌భాషలో వర్డ్‌ఛాంపియన్‌షిప్ పోటీలను వీడియోకాన్స్ ఫ్రెన్స్‌ద్వారా నిర్వహించారన్నారు. ఆ విద్యార్తిని అత్యంత ప్రతిభ చూపి క్లస్టర్, మండల స్థాయిలో విజేతగా నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. జిల్లాస్థాయి పోటీలు ఈనెల27వతేదీన నిర్వహిస్తారన్నారు. జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థిని నైనికను ప్రధానోపాధ్యాయుడు రవీంద్రకుమార్, ఉపాధ్యాయిని జీవని, పాఠశాల విద్యాకమిటి చైర్‌పర్సన్ కె.లావణ్య తదితరులు అభినందించారు. నైనిక జిల్లాస్తాయిలో కూడా ప్రతిభ చూపి విజేతగా నిలవాలని వారు ఆకాంక్షించారు. పాఠశాలకు, గ్రామానికి మంచిపేరు తేవాలని వారు ఆకాంక్షించారు.

## కోటేశ్వరాలయం పరిశీలన సంగం సీఐ



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలంలోని కోటితిర్థం గ్రామంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్టు సీఐ వేమారెడ్డి తెలిపారు. ఈనెల 25 నుంచి జరుగనున్న కోటేశ్వరాలయంలో శివరాత్రి మహోత్సవ ఏర్పాట్లను ఆయన సోమవారం పరిశీలించారు. వారం రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని బారిగేట్లు, టెంట్లు వేయాలని ఆలయ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎస్ఐ తిరుమలరావు, మండల టీడీపీ నాయుకులు కొమ్మి పార్ధసారథి నాయుడు, హెడ్ కానిస్టేబుల్ జగన్నాథం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామివారికి పట్టువస్త్రాల కార్యక్రమంలో కిలారి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జునస్వామి-శ్రీ భ్రమరాంబ అమ్మవార్లకు రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి అనం రామ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే తదితరులు పట్టువస్త్రాలు సమర్పించే కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు పాల్గొన్నారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రి రామనారాయణరెడ్డి స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుబ్రహ్మణ్యంనాయుడు కూడా సాంప్రదాయ తరహాలో పట్టు వస్త్రాలను తీసుకెళ్ళి స్వామి, అమ్మవార్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం నాయకుడు, సోమశిల ప్రాజెక్టు కమిటీ చైర్మెన్ వేలూరు కేశవచౌదరి, పలువురు తెలుగుదేశం నాయకులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ లో వైభవంగా సరస్వతీ పూజ

**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కాలేజీలో సరస్వతి దేవీ పూజ కార్యాక్రమాన్ని సోమవారం విద్యార్థులు, అధ్యాపకులు వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు నాగేశ్వర రావు చేతుల మీదుగా సరస్వతీ పూజను కరస్పాండెంట్ మూలంరెడ్డి. సుధాకర్, ప్రిన్సిపాల్ అన్నం.సుబ్బారావు, జీ.ఎన్.రెడ్డి పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సర్వ జగత్తుకు జ్ఞానాన్ని ప్రసాదించేవారు చదువుల తల్లి సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నివేదన, మహా మంగళహారతి సమర్పించారు. ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో కళాశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు సరస్వతి దేవిని ప్రత్యేకంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం విద్యార్థులకు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం హాల్‌టిక్కెట్లను, పరీక్ష అట్టలను, సామాగ్రిని అందించారు. కళాశాలలో ఇటీవల నిర్వహించిన ప్రీ పబ్లిక్ పరీక్షలో 460 మార్కుల పైన సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపికలను, నగదు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీ.నారాయణ రెడ్డి, అకడమిక్ ఇన్ ఛార్జ్ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ ఏ.చంద్రశేఖర్ యాదవ్,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మన్ ఆదురు వెంకటసుబ్బులు, ఆర్య వైశ్య నేత పొట్టి.సుధకర్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

### నెల్లూరు నగరపాలక సంస్థ ఉత్తమ ర్యాంక్..

# సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### కమిషనర్ సూర్య తేజ



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీల ఎంపికలో నెల్లూరు నగరపాలక సంస్థ ఉత్తమ ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కమిషనర్ సూర్యతేజ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ సూర్యతేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షణ్ అభిప్రాయ సేకరణ కోసం నగరంలో ఓట్ ఫర్ వెబ్, ఓట్ ఫర్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను నగరవ్యాప్తంగా ప్రచారం చేయాలని కమిషనర్ తెలియజేశారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో నిర్దేశించిన 10 ప్రశ్నలకు జవాబులు అందజేసి తమ అభిప్రాయాలను వెలిబుచ్చాలని కమిషనర్ కోరారు. అదేవిధంగా టిడ్కో గృహాలు క్యాన్సిల్ అయిన వారికి వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించడంతోపాటు, ఆయా గృహాలను నూతన లబ్ధిదారులకు కేటాయించును న్నామని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ప్రజలనుంచి ఎక్కువగా రోడ్ల మరమ్మతు పనులు, నూతన రోడ్ల మంజూరు, నూతనంగా డ్రైను కాలువల నిర్మాణం కోసం విజ్ఞాపనలు అందుకున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయం లోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్-15, హౌసింగ్-24, టౌన్ ప్లానింగ్-11, రెవెన్యూ-2, పబ్లిక్ హెల్త్-3, అప్కాస్-1, ఎస్టాబ్లిష్మెంట్-2, మొత్తం - 58 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డీసీపీ పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# అదానీ ఫౌండేషన్ మెగా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన

### కలెక్టరేట్‌లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆనంద్



నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సోమవారం ఉదయం కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)లో భాగంగా అదానీ ఫౌండేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ వారు ఏర్పాటుచేసిన వైద్యశిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆనంద్ ప్రారంభించారు. ప్రతి సోమవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శిస్తున్న వందలాదిమంది ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. మెగా ఆరోగ్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించిన వైద్యశిబిరంలో ప్రజలు, కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు, జర్నలిస్టులకు అపోలో ఆసుపత్రి వైద్యుల బృందం వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మంచి ఉద్దేశ్యంతో ప్రజల కోసం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించిన అదానీ ఫౌండేషన్‌ను జిల్లా కలెక్టర్ ఆనంద్ అభినందించారు. అదానీ కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ నాయకత్వంలో, నెల్లూరు జిల్లాలో ప్రజలకు ఆరోగ్య సంరక్షణను అందించేందుకు తీసుకున్న చర్యలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్, కార్పొరేట్ వ్యవహారాల అధిపతి కేఎం రామ్, హెచ్ఆర్ అడ్మిన్ అధిపతి అనురాగ్ ద్వివేది, భద్రత పర్యావరణ విభాగ అధిపతి కౌశల్ సింగ్, డాక్టర్ సుహర్షన్ రెడ్డి, రవీంద్ర టి, అరుణ్ టి, షేక్ షాహుల్ హమీద్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్‌లో బ్లాక్ బెల్ట్




నెల్లూరు, మేజర్‌న్యూస్ : నెల్లూరు వాస్తవ్యులు కటకం చైతన్య కుమారుడు కటకం దీక్షన్ మాగుంట లేఔట్ లోని 'ద లెజెండ్స్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' స్కూల్‌లో మాస్టర్ ప్రభాకర్ రెడ్డి శిక్షణలో ఆదివారం నాడు బ్లాక్ బెల్ట్ తీసుకోవడం జరిగినది. బ్లాక్ బెల్ట్‌తోపాటు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ పూర్తయినట్లుగా 'బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్'ను కూడా మాస్టర్ చేతుల మీదుగా కటకం దీక్షన్‌కి అందజేయడం జరిగింది. తన కుమారుడి ప్రతిభ చూసి తల్లితండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ అన్నింటిలో పాల్గొని ప్రతి ఫార్మేట్‌లో బంగారు పతకాలను అందుకోవడం చాలా గర్వకారణంగా ఉందని, ఇంత గొప్ప మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ మన నెల్లూరులో ఉండడం వారి వద్ద తన కుమారుడు విద్యను అభ్యసించడం తల్లితండ్రులుగా చాలా గర్వంగా ఉందని తెలిపారు. తన కుమారుడిని ఇంతటి స్థాయికి తీసుకు వచ్చిన మాస్టర్ ప్రభాకర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి తల్లితండ్రులు పిల్లలను చిన్నపటి నుండే వారికి ఆటల్లో శిక్షణ ఇప్పించి వారిలోని ప్రతిభను గుర్తించాలని తెలిపారు.

## శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు



ఉదయగిరి, మేజర్‌న్యూస్ : ఈనెల 26న జరిగే మహా శివ రాతిర పర్వదినం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఉదయగిరి ఆర్టీసీ డిపోనుండి ప్రత్యేక బస్ సర్వీసులను ఏర్పాటు చేసినట్లు డీఎం శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ.. డిపో పరిధిలోని సిద్దేశ్వరం, ప్రకాశం జిల్లా పరిధిలోని భైరవకోన మిట్టపల్లి నారాయణస్వామి క్షేత్రాలకు 19 సర్వీ సులను నడుపుతున్నా మన్నారు. ఉదయగిరి-సిద్దేశ్వరం 7, ఉదయగిరి- భైరవకోన 7, సీతారాం పురం-కోవిలంపాడు 3, సీతారాంపురం- సిద్దేశ్వరం 2వంతున బస్సులు నడుపుతున్నామన్నారు. భక్తుల రద్దీని బట్టిఅదనంగా సర్వీసులు నడుపుతామన్నారు. ఈబస్సుల్లో సాధారణ ఛార్జీలే వసూలు చేస్తారన్నారు. భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకుని డిపో అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని, ఆర్టీలో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు.




సూర్య

## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, విడవలూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాలెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సివిడి ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9963827227**


## శేష వాహన సేవలో ఆది దంపతులు



నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరం మూలాపేటలోని శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం చప్పర ఉత్సవం, రాత్రి శేషవాహన సేవ నిర్వహించారు. ఈ వేడుకలు చూడడానికి భక్తులు విశేషంగా తరలివచ్చారు. భక్తులకు దేవస్థానం వారు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ వేడుకలు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## సుందరేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాలు



నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ : నెల్లూరు, దర్గామిట్టలో వేంచేసియున్న శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలోని శ్రీ సుందరేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాలు సంబంధించి ఫిబ్రవరి 24 నుంచి 28 శుక్రవారం వరకు జరుగునునని, ఇందులో భాగంగా మొదటి రోజు శ్రీ సుందరేశ్వర స్వామి వారికి అంకురార్పణ కార్యక్రమం జరిగిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించడం జరిగింది. పై కార్యక్రమాలన్నీ ఆలయ ప్రధాన అర్చకులు సురా వర్దుల రఘురాం మూర్తి, వేదపండితులు అర్చకులు ఘనంగా నిర్వహించారు.

## పీ4-సర్వే బాధ్యతగా నిర్వహించాలి

ఉదయగిరి, మేజర్‌న్యూస్ : మండలంలో జరుగుతున్న పీ-4 సర్వేను సచివాలయ సిబ్బంది బాధ్యతగా నిర్వహించాలని ఎంపీడీవో ఏ.అప్పాజీ పేర్కొన్నారు. ఆయన సోమవారం తనకార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ.. ఈనెల 22 నుంచి జరిగే ఈసర్వేను సిబ్బంది ఇంటికి తిరిగి సమగ్ర వివరాలు సేకరించి నమోదు చేయాలన్నారు. మండలంలో 10206 గృహాలను సందర్శించి సర్వే చేయాల్సి వుండగా ఇప్పటికే 6,253 గృహాలను సర్వే పూర్తిచేశామన్నారు. మార్చి 1నుండి వేసవిని ముందస్తుగా దృష్టిలో వుంచుకుని క్రాష్ ప్రోగ్రాం జరుగుతుందన్నారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సమస్యలుంటే వెంటనే తన దృష్టికి తేవాలన్నారు. సర్వేకు ప్రజలు సహకరించాలన్నారు. మంగళవారం సాయంత్రానికి సర్వే పూర్తిచేయాలన్నారు.